నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శుక్రవారం | మార్చి 01, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని కలిసిన నాయకులు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని గురువారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్ ,నందికొండ ఒకటో వార్డు కౌన్సిలర్ రమావత్ మంగత నాయక్ హిల్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీ లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ,అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చినట్టు తెలిపారు. వారి వెంట ధన్సింగ్ తండా సర్పంచ్ దూప్ సింగ్ ఉన్నారు.

ఆదర్శ ప్రభుత్వ పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

నవతెలంగాణ-త్రిపురారం

లోకల్ హాలిడే ఇవ్వడాన్ని నిరసిస్తూ మండలంలోని ఆదర్శ ప్రభుత్వ పాఠశాల ఎదుట ధర్నా గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారుల పర్మిషన్ లేకుండా పక్కా ఊరిలో పండుగ పేరుతో కంపా సాగర్ ఆదర్శ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కనీసం రాష్ట్ర విద్యాశాఖాధికారులుఆదేశాలు పాటించ కుండా బోర్డు పరీక్షల సమయంలో ఎలాంటి లోకల్ హలిడే లు ఇవ్వవద్దని చెప్పిన వినకుండా లోకల్ హలిడే ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఆదేశాలు తుంగలో తొక్కిన ప్రిన్సిపాల్ ,ఎంఈఓపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ , డీఈఓలు వెంటనే స్పందించి ప్రధానోపాధ్యాయురాలు ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండు చేశారు. మూడు లక్షలు రూపాయలు ఆదర్శ పాఠశాలలో అవినీతి అక్రమాలు జరిగాయని ఈ విషయం పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోఉద్యమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ నవీన్ మహేష్ రఘు తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ వాహనాలే టార్గెట్

- అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్
- రూ.2,77,000 నగదు, రెండు సెల్ ఫోన్లు , కారు, పనిముట్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు



నవతెలంగాణ-నల్లగొండటౌన్

పార్కింగ్ చేసి ఉన్న వాహనాలే టార్గెట్ చేస్తూ అద్దాలు పగలగొట్టి డబ్బులు దొంగిలిస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత నెల 30న పెద్దవూర మండలం చిన్నగుడెం గ్రామానికి చెందిన రావుల శంకర్ టీఎస్ 05 UE 9255 నెంబర్ గల టాటా ఏసీ ట్రాలీలో అతనికి చెందిన కొన్ని గొర్రె పిల్లలను మిర్యాలగూడ అవంతిపురం సంతలో అమ్ముకున్నాడు. వచ్చిన రూ.97వేలు తువాల నందు చుట్టి టాటా ఏస్ క్యాబిన్ డిక్కీలో పెట్టుకొని తిరిగి తన సొంత గ్రామానికి వెళుతూ మార్గ మధ్యలో ఉన్న ఎఫ్‌సీఐ దగ్గర తన వాహనాన్ని ఆపి హోటల్ కి వెళ్లాడు. హోటల్‌కు వెళ్లి వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తులు వాహనం ముందు డోర్ గ్లాస్ ను పగలగొట్టి క్యాబిన్ డిక్కీలో గల డబ్బులను ఎత్తుకెళ్లారు. దీంతో బాధితుడు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుమేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గురువారం బాదలాపురం బస్ స్టేజ్ వద్ద కోదాడ-జడ్చర్ల ఎస్‌హెచ్ 167 రోడ్డుపై వాహనాలు పోలీసులు తనిఖీ చేస్తుండగా ఏపీ 39 హెచ్ జె 8369 నెంబరు ఎర్టీగా కారులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. కారును ఆపి తనిఖీ చేయగా, వారి వాహనంలో అద్దాలను పగలగొట్టుటకు వాడే పనిముట్లు, కొంత నగదు కలిగి ఉన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన పిట్ల మహేష్,ఆవుల రాకేష్, వారిద్దరిని అదుపులోకి విచారించాగా విషయం వెలుగులోకి చ్చింది. ఇదే కాకుండా మిర్యాలగూడెంలో రెండు చోట్ల నగదు దొంగిలించారు. వారి నుండి రూ.2,77,000 నగదు, రెండు సెల్ ఫోన్లు ,ఒక ఎర్టిగా కారు ,కొన్ని పనిముట్లు స్వాధీనం .చేసుకున్నట్టు తెలిపారు. కేసులను త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుకొని , సొత్తు రికవరీ చేసిన సీఐ వీరబాబు, మిర్యాలగూడ రూరల్ ఎస్సై సతీష్, సిబ్బంది సీసీఎస్ గిరి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, సైదులులను డీఎస్పీ అభినందించారు.

ఏఎమ్మార్పీ వరద కాలువలకు నీటిని విడుదల చేయాలని వినతి



నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఏఎమ్మార్పీ వరద కాలువలకు నీటి విడుదల చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) అనుబంధ ప్రజా సంఘాల నాయకులు గురువారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ... వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నియోజకవర్గంలోని పలు గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి ఇబ్బంది ఎదురవుతుందన్నారు. నియోజకవర్గంలో పదివేల ఎకరాలకు పైచిలుకు పండ్ల తోటలు ఉన్నాయని బావులు బోర్ల కింద వరిచేలు వేశారని తెలిపారు. శనగచేలు పీకడానికి వచ్చాయని నీరు లేక రైతులు లబోదిబోమంటున్నారని పేర్కొన్నారు.కనీసం పశు , జీవాలకు తాగేందుకు కూడా నీరు లేదన్నారు. వరద కాలువల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపితే భూగర్భ జలాలు పెరిగేందుకు తోడ్పడుతుందని , రైతుల కష్టాలను తెలుసుకొని వారం రోజులపాటు నీటిని విడుదల చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కే బషీర్, కెవీపీఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున, రైతుకు నరేష్, బీమా, హాతిరాం,పాండు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రైతాంగ పోరాటాన్ని నిర్బంధంతో
ఆపాలనుకోవడం మోడీ అవివేకం

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-కేతపల్లి

రైతాంగ పోరాటాన్ని నిర్బంధంతో ఆపాలనుకోవడం మోడీ అవివేకమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా రైతులు నిర్వహిస్తున్న పోరాటం చారిత్రాత్మకమైనదన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నియంతృత పోకడలతో రైతు ఉద్యమాన్ని అనువిచివేయడానికి నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాల్పులు జరిపి అనేకమంది రైతుల చావులకు కారణమైన మోడీని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రైతులు, వ్యవసాయ కార్మికులు ఓడించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పేరుతో రోడ్ల విస్తరణ పారిశ్రామికరణ పేరుతో దేశవ్యాప్తంగా అనేకమంది పేద రైతులని వ్యవసాయ కార్మికుల్ని నిర్వాసితులను చేస్తున్నాడన్నారు. సరియైన నష్టపరిహారం చెల్లించకుండా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ పేదల నోట్లు మట్టి కొట్టి భూమికి దూరం చేసిన మోడీ ప్రభుత్వం 2012లో పార్లమెంటు సాక్షిగా తీసుకువచ్చిన భూ సేకరణ చట్టాన్ని అమలు చేయడంలో ఘోర వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్రంలో 31 లక్షల ఎకరాల భూమి ఉందనిప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున ఇవ్వాల్సి ఉందన్నారు. లక్షలాదిమందిఇల్లు ఇల్లు స్థలాలు లేక ప్రభుత్వం ఇస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నప్పటికీ పాలకులు పేదలకు ఇల్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. భూమిలేని పేదలందరికీ కూలి బందు పథకం ద్వారాపది లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరిచి 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు. ఆహార భద్రత చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని కోరారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పనులు కల్పించి, రోజు కూలి రూ.800 ఇవ్వాలని రాష్ట్ర బడ్జెట్లో ఉపాధి హామీకి 15శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. కేతపల్లి, కొండకింది గూడెం, తుంగతుర్తి ,గుడివాడ బండపాలెం గ్రామాలలో జరిగిన సభ్యత్వ క్యాంపెన్లో సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి నూర్దు మారయ్య, సంఘం కేతపల్లి మండల కార్యదర్శి చౌగోని నాగయ్య, నాయకులు, వీరబోయిన చౌడయ్య .వంగూరి వెంకన్న .కేశవులు .అల్లి దిలీప్. ప్రభాకర్ .మల్లయ్య పాల్గొన్నారు.

నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని మార్చి 1 తేది నుండి 30 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని ఎస్పీ చందనా దీప్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈవిషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోనున్నట్టు పేర్కొన్నారు.



పుస్తక పఠనంతో విజ్ఞానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పుస్తకాలు చదవడం వల్ల పిల్లల విజ్ఞానం పెరుగుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి అన్నారు. గురువారం ప్రముఖ రచయిత, బాల సాహితీవేత్త, ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పాఠశాల గ్రంథాలయానికి ఎంతో విలువైన పుస్తకాలను అందజేశారన్నారు. బంతిపూలు, బహుమతి వంటి తను రాసిన కథల పుస్తకాలతో పాటు, బాల చెలిమి వారి ఉమ్మడి పది జిల్లాల పిల్లల కథల పుస్తకాలతో పాటు అనేక బాల సాహిత్య పుస్తకాలను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కథలు చదవడం ద్వారా విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందడమే కాకుండా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను విద్యార్థులు చదివేలా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాల గ్రంథాలయానికి ఉచితంగా పుస్తకాలు అందజేయడం పట్ల రచయిత బుచ్చిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నవ తెలంగాణ - నాంపల్లి

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ (సిఎస్) ఈ.రజినీకాంత్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ (డివో)ఈ.సంపత్ రావుతెలిపారు. రెండవ రోజు జరిగిన తెలుగు, సంస్కృతం పరీక్షలకు 388 మంది హాజరు కావాల్సి ఉండగా, 379 మంది హాజరయ్యారు." పరీక్షలను ఫ్లయింగ్ స్క్వాడ్ బాలాజీ నాయక్ బృందం ఆకస్మిక తనిఖీ చేసింది.

నార్కట్‌పల్లి : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, చిన్న నారాయణపురం బాలికల గురుకుల పాఠశాలలో, ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 129 మంది విద్యార్థులకు 6 మంది గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. అదేవిధంగా బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో 147 మంది విద్యార్థులకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్టుకళాశాల ప్రిన్సిపాల్ టి.రమ పేర్కొన్నారు.

నేటి నుండి రేషన్ షాప్‌ల ద్వారా బియ్యం పంపిణీ ప్రారంభించాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జిల్లాలోని అన్ని రేషన్ షాప్‌ల ద్వారా విధిగా బియ్యం పంపిణీ చేయాలని డిఎస్ఓ వి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో రేషన్ డీలర్లకు సూచించారు. లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామా హెచ్చరించారు.

మద్య విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన తుప్పరి యాదగిరి అక్రమంగా తన ఇంట్లో మద్యం విక్రయిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. 30 ఆఫీసర్ ఛాయిస్ క్వార్టర్లు,14 ఐబి కోటర్లు స్వాధీనం చేసుకొని యాదగిరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రంగారెడ్డి తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, సిబ్బంది శంకర్ రెడ్డి, సైదులు,రమేష్,వహీద్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ అధ్యాపకులుగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు



- అభినందనలు తెలిపిన నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం, ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం



నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం, నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ శిక్షణ పొందిన విద్యార్థులకు గురుకుల డిగ్రీ అధ్యాపకులుగా ఉద్యోగాలు సాధించడాన్ని అభినందిస్తున్నామని ట్రస్ట్ కన్వీనర్ అక్కనపల్లి మీనయ్య, ఫ్యాకల్టీలు భాస్కర్ రెడ్డి, సుల్తానా, డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ కే.శ్రీనివాసు, డాక్టర్ సరస్వతి, డాక్టర్ కృష్ణవేణి ,ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం యాజమాన్యం నంద్యాల నరసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. నల్లగొండలోని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం నేపథ్యంలోని నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఆన్లైన్ కోచింగ్ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులు గురువారం ప్రకటించిన ఫలితాలలో గురుకుల డిగ్రీ కళాశాలల అర్థశాస్త్ర ఉపన్యాసకులుగా ఎక్కువ సంఖ్యలో ఎంపిక కావడంపట్ల ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్, ఫోరమ్ అధ్యక్షులు డా.అక్కేనపల్లి మీనయ్య హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన వారిలో బుగ్గా నరేందర్, కిరణ్ కుమార్ రమావత్, నీలకుమారి, రాజు సిరివిల్ల, సాహితీ ముక్కెర, టి.సవిత. జి.సుష్మ ఉన్నారు. దీనితోపాటు గురుకు లాలకు సంభందించి ఇంతకు ముందే ప్రకటించిన సోషల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ శిక్షణ పొందిన మా స్టూడెంట్స్ లక్ష్మన్ మేతరి, మమత బోగ, ప్రేమలత దేశపాక, రాఘవేందర్ , రమావత్ తిరుపతి, సృజన మొర్సు ఎంపికావడం పట్ల ఫోరమ్ బాధ్యులు ఫ్యాకల్టీ మెంబెర్స్ భాస్కర్ రెడ్డి, సుల్తానా, డా. అంజిరెడ్డి, డా.వెంకటేశం, డా.కె.శ్రీనివాస్, డా.సరస్వతి, డా.కృష్ణవేణి హర్షం వెలిబుచ్చారు. విజ్ఞాన కేంద్ర బహుముఖ సేవలను అందిస్తూ పేద ప్రజల, విద్యార్థుల ఆదరాభిమానాలను చూరగొంటూ కార్యకలాపాలను విస్తృతం చేస్తున్నదని ట్రస్ట్ కార్యదర్శి నంద్యాల నర్సింహారెడ్డి, కోశాధికారి జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ట్రస్ట్ కార్య నిర్వాహక కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి పేర్కొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్తా

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు .గురువారం మండలంలోని కట్టకొమ్ముతాండలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ను ప్రారంభించారు. అనంతరం గుడ్డిలచ్య తండాలో రూ. 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డును, ముదిగొండ గ్రామంలో రూ. 5 లక్షల సీసీ రోడ్డును, రూ. 6 లక్షలతో చేపట్టే పైప్ లైన్ పనులను శంకుస్థాపన చేశారు. జరుపుల తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌పార్మర్స్ ను ప్రారంభించారు. రూ. 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు . పాత్ లవత్ తండాలో రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ప్రారంభించారు. పడమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మనం- మన బడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన క్యాలండర్ ను ఆవిష్కరించారు. బండ మీద తండాలో రూ. 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే బాలునాయక్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ జానీ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,మాజీ ఎంపీపీ పల్లా నర్సింహారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్, ఎంపీడీఓ సుదర్శన రెడ్డి,పీఆర్ ఏ ఈ శంకర్య, ముదిగొండ, పడమటి పల్లి ఎంపీటీసీ లు జీవన్ రెడ్డి, పర్వతాలు,పల్లా దేవేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ,వలమల్ల ఆంజనేయులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు. శివయ్య,నార్య సత్యం ,బాలు, సర్య,సీత్య నాయక్ , కొటేస్, రాజు,పాండు నాయక్, గోవిందు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పొలంలో మొసలి



నవతెలంగాణ- త్రిపురారం

మండల కేంద్రంలో చెరువులో ఉన్న మొసలి దాదాపు కిలో మీటరు దూరంలో ఉన్న వ్యవసాయ పొలాల్లో సంచరిస్తూ రైతుల కు కనిపించిన ఘటన గురువారం చోటు చేసుకుంది.రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారంలో శ్రీ సీతా రాములు స్వామి వారి కి చెందిన మాన్యం పొలం ను అదే గ్రామానికి చెందిన కోడి నాగయ్య కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఎప్పటి లాగే తెల్లవారు జామున పొలం వద్ద విద్యుత్ మోటారు తో నీరు పెట్టడం కోసం పొలం వద్దకు వచ్చాడు. పొలం మొత్తం గేదేలు తొక్కినట్టు పాయలు ఉండగా పరిశీలించి చూడగా అక్కడ మొసలి ఉండడం గమనించాడు. చుట్టూ పక్కల రైతుల ను పిలిచి చూడగా పెద్ద మొసలి ఉండడం తో పోలీసులకు,అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. మొసలి ఎక్కడి నుండి వచ్చింది అని వ్యవసాయ పొలాల్లో వెతకగా చెరువు ఉన్న ప్రాంతం నుండి వరి పొలాల నుండి ఇక్కడి వచ్చినట్లు గుర్తించారు.నాగార్జున సాగర్ బేస్ క్యాంపు నుండి వచ్చిన క్యాచర్లు తావు, వెంకటయ్య మొసలిని బంధించారు. దానిని నాగార్జునసాగర్ జలాశయంలో వదిలారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో మిర్యాలగూడ రేంజర్ ఆనంద్ రెడ్డి బీట్ ఆఫీసర్లు పోలీసులు రైతులు పాల్గొన్నారు.

చెరువుగట్టు హుండీ రూ.18,63,680



నవతెలంగాణ- నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు స్వామివారి వార్షికబ్రహ్మోత్సవాల్లో భక్తులు సమర్పించిన కానుకల హుండీని గట్టు కింద అమ్మవారి ఆలయ హుండీలు గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను గురువారం ఆలయ అధికారులు లెక్కించారు. . గట్టు కింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.3,92,160 లు మరియు గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ. 14,71,520లుమొత్తం కలిపి 16 రోజులకు గాను రూ.18,63,680 వచ్చి నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ పేర్కొన్నారు. గతేడాది శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం 20 రోజులకు గాను రూ.24,56,100 ఆదాయం వచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె. మహేంద్రకుమార్, దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్. వెంకటలక్ష్మి, శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, నందిగామ, ఐడిబిఐ.బ్యాంకు సిబ్బంది , దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే అత్యుత్తమ ఫలితాలు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

విద్యార్థులు పట్టుదలతో చదివితే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ చల్లం పాండురంగారావు, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య అన్నారు. పీఆర్ఆర్ ఫౌండేషన్, సీపీఐ గ్రామ శాఖ అధ్యర్యంలో మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో జెడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను గురువారం పాఠశాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలనుండి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు బోధించిన బోధనలతో పాటు తమ చదువులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ అధ్యయనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అంజిరెడ్డి, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు బోడిగే సైదులు,మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం,గ్రామ కార్యదర్శి కేతరాజు అంజయ్య,సీనియర్ నాయకులు జిల్లా లక్ష్మయ్య,సీమ అంజయ్య, వెంకటేశం,రత్నం లింగస్వామి పాఠశాల ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | మార్చి 01. 2024 | www.navatelangana.com

సీసీ రోడ్ల నిర్మాణంలో అవకతవకలపై విచారణ జరపాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో నిర్మిస్తున్న సీసీరోడ్ల నిర్మాణం లో జరుగుతున్న నాసిరకం పనులపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక 9వ వార్డులో జరిగిన శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో వేసిన సిసి రోడ్లు, తారు రోడ్లుల నిర్మాణం నాసిరకంగా చేపట్టారని విమర్శించారు. సరైన పద్ధతులలో సిమెంటు, ఇసుక, కంకర వాడలేదన్నారు. రోడ్లు వేసి వారం రోజులు తిరగక ముందే రోడ్లు ఖరాబై పెచ్చులు ఊడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని అతని లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో జరిగిన రోడ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అధికారుల ద్వారా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యురాలు గండమల్ల భాగ్యమ్మ, శశిరేఖ, దొంతుల చంద్రయ్య, భాగ్యమ్మ, సైదమ్మ, ప్రమీల, జ్యోతి, బాచి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ లెక్చరర్‌గా తిమ్మాపురం వాసి ఎంపిక

నవతెలంగాణ-చివ్వెంల



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన గన్నేర్ల సైదాచారి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ లెక్చరర్‌గా ఎంపికయ్యారు. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో కష్టపడి చదివి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్ గా ఎంపికయ్యాడు. గురువారం ఆయన్ను గ్రామస్తులు బంధుమిత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటచారి, మధుసూదన్ రెడ్డి, లలిత్ కుమార్, సురేష్ ,సంజీవరెడ్డి ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎస్ వైట్ సిమెంట్ పరిశ్రమకు ప్రజామోదం

- సర్వేనెంబర్ 540 భూముల సమస్యలు పరిష్కారానికి గ్రామసభ " కలెక్టర్ వెంకట్రావు
- పర్యావరణ నిబంధన పాటిస్తాం: యాజమాన్యం

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని పెదవీడు రెవిన్యూశివారులోని సుల్తాన్ పూర్ తండా సమీపంలో 540 సర్వే నెంబర్ లో గురువారం కలెక్టర్ వెంకట్రావు అధ్యక్షతన ఎన్జీఎస్ వైట్ సిమెంట్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణ జరిపారు.ఈ సందర్భంగా పెద్దమొత్తంలో ప్రజలు నిర్మాణానికి మద్దతు పలికారు. ముందుగా యాజమాన్యం తరపున మాట్లాడుతూ రోజుకు 2 టన్నుల వైట్ సిమెంట్ ఉత్పత్తి చేయటం జరుగుతుందని,ముడి సరుకు క్లిన్ కర్ అరబ్ దేశాలైన మలేషియా, దుబాయ్ ప్రాంతాల నుండి దిగుమతి చేసుకుంటామని, దేశంలో ఈ పరిశ్రమలు ఎక్కువగా రాజస్థాన్‌లో ఉన్నాయని, సున్నపురాయిని రఘునాథపాలెం ప్రాంతం నుండి తీసుకోవడం జరుగుతుందని పూర్తి కాలుష్యరహితంగా పరిశ్రమ ఉంటుందని యాజమాన్యం తరపున వెల్లడించారు. పరిశ్రమ నిర్మాణంలో 25 మంది పర్మినెంట్ ఉద్యోగులను, 25 మందిని కాంట్రాక్టు ఉద్యోగులుగా, నిర్మాణ అనంతరం 20 మంది పర్మినెంట్ ఉద్యోగులుగా, 50 మంది కాంట్రాక్టు ఉద్యోగులుగా తీసుకుంటామని తెలిపారు.పరోక్షంగా వందలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు.పర్యావరణ శాఖ నియమ నిబంధనల ప్రకారం పరిశ్రమ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ పరిశ్రమ నిర్మాణ స్వాగతిస్తున్నామని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సూచించారు. విరివిగా చెట్లు నాటాలన్నారు.పలువురు 540 సర్వే నెంబర్‌లో భూసమస్యలుపరీతంగా ఉన్నాయని చెప్పడంతో కలెక్టర్ స్పందిస్తూ పెదవీడిలో అతిత్వరలో 540 సర్వే నెంబర్ సమస్యల పరిష్కారానికి గ్రామసభ నిర్వహిస్తామని తెలిపారు. చిన్న,చిన్న పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధిని కాంక్షిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. 46 మంది ప్రత్యక్షంగాను తమఅభిప్రాయాలు వెల్లడించగా,81 మంది పర్యావరణ ఆఫీస్ కి లెటర్ ల ద్వారా, ఈ మెయిల్స్ ద్వారా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు పర్యావరణ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఈఈ సురేష్ బాబు,అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు,తహసీల్దార్ మంగ,ఎండి నారాయణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, జడ్పిటిసి జగన్నాయక్ తదితరులు పాల్గొన్నారు.హుజూర్‌నగర్,కోదాడ, మునగాల సిఐలు చరమందరాజు,రజితారెడ్డి రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

మహిళా టైలర్స్‌కు వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శినెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



మహిళా టైలర్స్ వర్కర్స్‌కు ప్రభుత్వం పది లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా టైలర్ కార్మికులకు యూనియన్ రిజిస్ట్రేషన్ చేసిన సందర్భంగా గురువారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబ బాధ్యతలో మహిళల కృషి ఎనలేనిదని కొనియాడారు. మహిళలకు ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్ లు ఇచ్చి ప్రభుత్వ పాఠశాల, రెసిడెన్షియల్ స్కూల్లో, కాలేజీలలో విద్యార్థిని, విద్యార్థుల యూనిఫామ్స్ టిచ్చింగ్ బాధ్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలోనే పట్టణంలో కుట్టు మిషను నడిపే మహిళలను సీఐటీయూ ఆధ్వర్యంలో సమీకరించి వారికి ప్రభుత్వం ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేయించేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి లు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు, రైతు బంధు పెట్టిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ పథకాలు కొనసాగిస్తూ శ్రామిక మహిళా పేరుతో పది లక్షల రూపాయలతో శ్రామిక మహిళా బంధును పెట్టి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం అందజేసే సిక్స్ గ్యారెంటీ స్కీమ్ లలో టైలరింగ్ మహిళా కార్మికులకు వర్తింప చేయాలనీ వారు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ములకలపల్లి ఉషా అధ్యక్షత వహించగా సరితా, కవితా, రజియా, మంగ, లక్ష్మీ, అరుణ, రోహిణి, అరుణ శ్రీ, మాధవి, అమీనా, జ్యోతి, కాంత, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ డిగ్రీ కళాశాలల సమస్యలపై మంత్రికి విన్నపం



నవతెలంగాణ-కోదాడరూరల్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ, పీజీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధి కళాశాలల యాజమాన్య సంఘం సభ్యులు గింజల రమణారెడ్డి , టి శ్రీనివాసరెడ్డి , కెపిబివి కుమార్ లు గురువారం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు . గడచిన పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రయివేట్ కళాశాలలకు ఫీజ్ రియంబర్స్‌మెంట్ సకాలంలో అందకపోవడంతో యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు . గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులు నడుపుతున్న పలు కళాశాలలు ఆర్థిక ఇబ్బందులతో సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలలు మూతబడ్డాయన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోని ప్రయివేట్ విద్యాసంస్థలను ఆదుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు . దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ ప్రయివేట్ విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఆత్మీయ అభినందన సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

నాగారం మండలం పనిగిరి గ్రామం ఆనంద్ గార్డెన్‌లో శుక్రవారం జరగబోయే భోజన ఆత్మీయ అభినందన సభను విజయవంతం చేయాలని టీఎస్‌యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ ఆత్మీయ అభినందన సభకు తుంగతుర్తి నియోజకవర్గం ఎంఈఎఫ్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి సంబంధం లేదని, ఇది కేవలం ఆత్మకూర్(ఎమ్) మండలంలో పనిచేయుచున్న ఒక వ్యక్తి తన సొంతంగా అభినందన సభను ఏర్పాటు చేసుకొని పనిగిరిలో నిర్వహించుకుంటున్నారన్నారు. అందులో తుంగతుర్తి నియోజకవర్గం లోని ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని తెలియపరిచారు. కానీ ఇతడు నాగారం మండలానికి సంబంధించిన ఉద్యోగ ఉపాధ్యాయులను కానీ, తుంగతుర్తి నియోజకవర్గం లోని ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులను గాని ఎవరిని సంప్రదించకుండా సొంత నిర్ణయంతో అభినందన సభను ఏర్పాటు చేసుకున్నారన్నారు. కానీ ఈ మీటింగ్ కు మాదిగ దండోరా, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాగారం, తుంగతుర్తి, నూతనకల్ ,మద్దిరాల, జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి తిరుమలగిరి మండల శాఖలకు సంబంధించిన మాదిగలు మాదిగ ఉద్యగులు ఎవరు కూడా హాజరు కాకూడదని మాదిగ ఉద్యకుల సంఘం జిల్లా అధ్యక్షులు సల్లగుండ్ల సోమన్న మాదిగ, తిరుమలగిరి మాదిగ ఉద్యోగ సంఘం అధ్యక్షులు చింతకుంట్ల అంబేద్కర్ మాదిగ, నాగారం మండల శాఖ అధ్యక్షులు బొజ్జ నాగయ్య తెలిపారు. ఈ సమావేశం బహుజన ఫోరం తరపున నిర్వహించే సమావేశం కాబట్టి తాము ఎమ్మెల్యేకు వ్యతిరేకం కాదని పేర్కొన్నారు.

పరీక్షా కేంద్రాలకు సెల్‌ఫోన్ల అనుమతి లేదు

- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-కోదాడరూరల్



పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతి లేదని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. గురువారం పట్టణంలోనీ కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. కేంద్రాల వద్ద పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకున్న చర్యలు, పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, విద్యార్థుల హాజరు వివరాలు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ పి జోష్న ను అడిగి తెలుసుకున్నారు. గురువారం జరిగిన పరీక్షకు 212 మంది విద్యార్థులు హాజరయ్యారని 5 గురు విద్యార్థులు హాజరు కాలేదని జిల్లా కలెక్టర్ కు ఆమే తెలిపారు. అనంతరం కలెక్టర్ పరీక్ష గదులను పరిశీలించి ,పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణం లో ఇంటర్మీడియట్ పరీక్షలలో భాగంగా గురువారం ఇంటర్ రెండవ సంవత్సరం కోదాడలో మొత్తం 1911 విద్యార్థులు గాను1837 హాజరయ్యారని, 74 మంది గైర్హా హజరరయ్యారని తెలిపారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ సాయి గౌడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారి రవికుమార్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పారేపల్లి మోహన్ రావు వర్ధంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీపీఐ(ఎం) పట్టణ నాయకులు, నవ తెలంగాణ విలేఖరి పారేపల్లి మోహన్ రావు నాలుగో వర్ధంతి సభను గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ మోహన్ రావు హుజూర్నగర్ నియోజకవర్గంలో ఎస్ఎఫ్ఐ నాయకుడుగావిద్యార్థి సమస్యల పరిష్కారానికి ఉద్యమం నడిపిన గొప్ప నాయకుడు అన్నారు. పార్టీ విస్తరణకు పేదల సమస్యలు తీసుకొని పనిచేశారని, నేరేడుచర్ల గ్రామపంచాయతీ వార్డు సభ్యునిగా వరుసగా మూడుసార్లు పార్టీ తరపున గెలిచి, పట్టణంలో మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. పత్రికారంగంలో నవ తెలంగాణ విలేకరిగా సీనియర్ జర్నలిస్టుగా ప్రజా సమస్యలను పత్రిక ద్వారా వెలుగులోకి తెచ్చిన నాయకుడు మోహన్ రావు అని కొనియాడారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ , బీఆర్ఎస్ నాయకులు నాగండ్ల శ్రీధర్ మోహన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, మొగిలిచర్ల రుద్రమ్మ, నీలా రామ్మూర్తి, ఎడ్ల సైదులు, అనేగంటి మీనయ్య ,ఎస్.కె ఆఫీజ్, వాసా సంపత్, కోదాటి సైదులు, బొల్లెపల్లి శ్రీను, మేకపోతుల సైదులు ,సట్టు కోటయ్య, పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- చిమిర్యాలలో సీసీరోడ్డు ప్రారంభం
- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



గ్రామాలభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామం 4 వ వార్డు పరిధిలో ఉపాధి హామీ చట్టం కింద మంజూరైన రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. అవినీతి లేని పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి మందలపు శేషు కృష్ణకుమారి, ఎంపీడీవో రామచంద్ర రావు ,ఎంపీటీసీ కలకొండ సౌజన్య బాలకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి,పిఎసిఎస్ చైర్మన్ రఘుపతి, కోదాడ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొత్త గురువయ్య, దామరచర్ల వీరప్రసాద్, మాజీ సర్పంచ్ కొండా శైలజ, కొండాపూర్ణ ,అలసకాని రవి ,కొత్త బ్రహ్మయ్య , గద్దె నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ఎంఈఓ బాలు నాయక్

నవతెలంగాణ-నాగారం



విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ బాలు నాయక్ అన్నారు. గురువారం మండలంలోని పసునూరు గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చి ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో 10జీపీఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుంట రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణ, పాఠశాల మాజి ఎస్ఎంసి చైర్మన్ దిగోజు సోమలక్ష్మి, కేజీబీవీ ఎస్ఓ శిరీన్ బేగం,ఉపాధ్యాయులు భూతం యాకమల్లు, శ్రీనివాస్, రాజేందర్, రమేష్, కార్తీక్ , మానసవీణ, కరుణాకర్, నరేష్ , సెరీనా, జగన్, పాల్గొన్నారు.

3,4,5తేదీల్లో ఖమ్మంలో అఖిలభారత విప్లవ పార్టీల ఐక్యత మహాసభలు

నవతెలంగాణ-నూతనకల్

ఈ నెల 3,4,5తేదీల్లో ఖమ్మంలో జరిగే అఖిలభారత విప్లవ పార్టీల ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నేడు హిందూ మతోన్మాద ఫాసిజం భారత పాలకవర్గాలు పెంచి పోషిస్తున్నాయన్నారు. మతం పేరుతో, దేవుని పేరుతో, రాజకీయాలు చేస్తున్న బిజెపి హిందూ మతోన్మాదం రెచ్చగొడుతూ, మైనారిటీ మతస్తులను దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్న వారిపై నల్ల చట్టాలను అమలు చేస్తూ, నాజీ హిట్లర్ కన్నా ఘోరంగా ప్రజలను కాల్చి చంపుతున్నార్నన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్గొడ్డలి నరసయ్య, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు బాణాల వెంకట్ రెడ్డి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జటంగి వెంకన్న, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పీఏసీఎస్ వైస్ చైర్మెన్ నరేష్

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ బుడిగం నరేష్ తన అనుచర వర్గంతో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఆయన ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే పద్మావతి బుడిగం నరేష్ కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. నరేష్ వెంట పదహారో వార్డుకు చెందిన కార్యకర్తలు నజీర్ సాయి, లక్ష్మీనారాయణ, ఉమా మహేష్, ఆనంద్, శివ, రఘు, గోపి, శ్రీకాంత్, శ్రీధర్, మున్న తదితరులు నరేష్ నాయకత్వంలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షునిగా చిన్ని

నవతెలంగాణ-కోదాడరూరల్



ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడిగా ఏర్పుల చిన్ని మాదిగను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ ఏకగ్రీవంగా నియమించారు.గురువారం పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో గ్రామాల్లో, మండలల్లో, నియోజకవర్గ స్థాయిలో కమిటీలు వేస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ, మాదిగ, మాదిగ ఉపకులాల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి జరిగే ఉద్యమాల్లో, పోరాటాల్లో పాల్గొనేందుకు మాదిగలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్,జిల్లా కార్యదర్శి బొల్లె పోగు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

'నిరుపయోగంగా డంపింగ్ యార్డు' కథనానికి స్పందన

నవతెలంగాణ-చివ్వెంల



నవతెలంగాణ దినపత్రికలో ప్రచురించిన నిరుపయోగంగా డంపింగ్ యార్డులు కథనానికి గురువారం అధికారులు స్పందించారు. స్పందించిన ఎంపీడీవో సంతోష్ మండలంలోని 31గ్రామపంచాయతీ లలో నిర్మించిన డంపింగ్ యార్డ్‌లో సేంద్రియ ఎరువులు తయారుచేసి గ్రామప ంచాయతీ లకు ఆదాయాన్ని సమాకూర్చాలని తెలిపారు. ఎంపీడీఓ ఆదేశాను సారం పాచ్య నాయక్ తండ గ్రామపంచాయతీ లోని డంపింగ్ యార్డ్ లో సేంద్రియ ఎరువు జల్లెడ పట్టించారు.

ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలో నేడు ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఒక్క నిమిషం నిబంధన ఉండడంతో విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకొని నోటీస్ బోర్డులపై తమ హాల్ టికెట్ నెంబర్ చూసుకొని తమకు కేటాయించిన గదులలోకి వెళ్లారు. గిరిజన గురుకుల పాఠశాలలో 176 మంది విద్యార్థులకు 164 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 12 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 246 మందికి,241 పరీక్షకు హాజరు కాగా 5 మంది గైరాజరయ్యారు.ఈ మేరకు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా అధికారులు సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి ప్రశాంతంగా నిర్వహించారు.

బీసీ పాదయాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మహిళా రిజర్వేషన్ కోసం, చట్టసభల్లో బీసీల వాటి లెక్క తేల్చాలని మార్చి ఒకటి నుండి మహబూబ్‌గర్ జిల్లా నవ పేట మండలం మెరుగున్ పల్లి మహావీరుడు పండుగ సాయన్న గ్రామం నుండి మొదలవుతున్న పాద యాత్రను జయప్రదం చేయాలని విన్నపం పోరాటం స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు చేకూరి లీలావతి కోరారు. గురువారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ ఈ పాదయాత్ర లక్ష్మణ్ బాపూజీ బెల్లి లలత శ్రీకాంత్ చారి మారోజు వీరన్న దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ గ్రామాల నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గ్రామం కిలాశాపూర్ వరకు మార్చి 21వ తేదీ వరకు 360 కిలోమీటర్ల పాదయాత్ర జరుగుతుందన్నారు .మహిళలు బీసీలు, విద్యార్థులు యువకులు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చైర్మన్ వెలుగు వనిత అరుణ్ అక్క పటేల్ పటేల్ వనజ సింగారపు అరుణతాటికొండ సద్గుణ తదితరులు పాల్గొన్నారు.

స్వల్పకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా అతి తక్కువ వడ్డీ రేటుతో లభించే స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు కోరారు. గురువారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ సంఘానికి నాబార్డు ద్వారా 15 లక్షల రూపాయలు మంజూరు అయినాయని వీటిని వ్యవసాయ స్వల్ప కాలిక రుణాలను ఇచ్చేందుకు సంఘంలోని కార్యవర్గ సభ్యులచే తీర్మానం చెయ్యనైనదని పేర్కొన్నారు , ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి సమ్మెట వెంకన్న సొసైటీ డైరెక్టర్లు కాసోజు మదనాచారి తొట్ల లక్ష్మయ్య ఏలేటి నారాయణ రెడ్డి, మతంగి వెంకన్న, గాడుదుల లింగయ్య, సంజీవ రెడ్డి, మల్లయ్య కార్యాలయ సిబ్బంది యాస రజిత, గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-మునగాల

బస్సు ప్రమాదంలో చనిపోయిన వ్యవసాయ దళిత కూలీల కుటుంబాలను ఆదుకోవాలని మాదిగల ఉద్యోగ సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మృతుల కుటుంబాలను పరామర్శించి మాట్లాడారు.చనిపోయిన వా రికి 30 లక్షలు గాయపడిన వారికి మె రుగైన వైద్యంతో పాటు రూ10లక్షలు అందించాలని కోరారు. మండలంలోని విజయరాఘవపురం, రేపాల, గ్రామా ల్లో నిరుపేద కుటుంబాలకు చెందినవారే మృతి చెందారని గుర్తుచేశారు. భవి ష్యత్తులో తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసు కోవాల్సిని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీ ఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మం డల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య తదితరులు పాల్గొని ఆ కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలి పారు.

వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



విశ్రాంత ఉద్యోగులు సమస్యలకు దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్లో ఫిబ్రవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదన్నారు. అనంతరం వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెంపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వై లక్ష్మీ నరసయ్య, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు,విద్యాసాగర్,చిగురుపాటి. వరప్రసాద్ రావు , భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, గడ్డం నరసయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణ కేంద్రంలో ఉన్న ఉస్మానియా మసీదులో మెరుగైన సౌకర్యాల కోసం వక్ఫ్ బోర్డు ద్వారా నిధులుమంజూరు చేయించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని పట్టణంలోని నివాసంలో డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు ఎస్కే మన్సూర్ అలీ కలసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రంజాన్ మాసం నుండి మసీదులో సౌకర్యాలను మెరుగుపరుస్తామని తెలియజేసినప్పటికీ నేటికి కూడా మసీదులో ఉన్న ఆసౌకర్యాలను తొలగించలేదన్నారు. ఇప్పటికైనా మసీదులో ఉన్న సౌకర్యాల మెరుగుదల కోసం నేటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వర్ఫ్స్ బోర్డ్ ద్వారా నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.బిక్కం, ఎస్‌కె. రజాక్ బాబా, ఎండి.జలీల్ జానీ మియా, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌గర్

పట్టణంలోని భూక్య నరసింహ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఓపెన్ సొసైటీ సభ్యులు గురువారం 50కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సులువ చందు, కోడిమల లక్ష్మణ్ ,వల్లభ దాసు కృష్ణ ,మీసాల సంతోష్ ,యూసఫ్ ,డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుబాటి బాబు రత్నం, సుశీల రత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా -ముగ్గురు కూలీలకు గాయాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మిరపకాయ కూలీలతో వెళుతున్న ఆటో బోల్తాపడి, ముగ్గురు కూలీలకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని చిమిరియాల క్రాస్ రోడ్ లో గురువారం జరిగింది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని చిమిర్యాల గ్రామానికి చెందిన రంజాన్ ఆటోలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా అనుమంచిపల్లి గ్రామానికి మిరపకాయల కూలీలతో వెళ్తున్నారు. ఆటో చిమిరియాల క్రాస్ రోడ్ వద్దకు రాగానే బోల్తా పడింది. అందులో ముగ్గురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. మస్తానమ్మ కు కుడి చేయి విరగడం,అచ్చమ్మకు ముఖం చెంపకు గాయాలు అయ్యాయి అని, మిగిలిన వారికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చికిత్స నిమిత్తం వారిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | మార్చి 01, 2024 | www.navatelangana.com

బిల్లులు ఆలస్యం కాకుండా చూడాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ఎస్‌టీఓ పరిధిలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఇన్కమ్ టాక్స్, జీతాల బిల్లులు ఆలస్యం లేకుండా సత్వరమే పాస్ అయ్యేలా చూడాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ కోరారు. గురువారం స్థానిక ఎస్‌టిఓ పురుషోత్తం రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి టీఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంచి రవికుమార్ మాట్లాడుతూ ఎస్‌టిఓ సానుకూలంగా స్పందించారన్నారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్-2024 డైరీ, అనుబంధ పుస్తకాలను ఆయనకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

- మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో ఆలేరు పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తిసుకుంటున్నామని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. పట్టణంలో గురువారం నీటి సరఫరాను పనులను పరిశీలించారు. ఇప్పటివరకు రూరల్, టౌన్‌కు మిషన్ భగీరథ వాటర్ సప్లై చేయడానికి అంతరాయం కలుగుతున్న సందర్భంగా రూరల్‌కు, టౌన్‌కు సపరేట్ చేసే విధంగా చర్యలు తీసుకొని మిషన్ భగీరథ వాటర్ ఆలేరు టౌన్‌కు నిరంతరాయంగా వచ్చే విధంగా సపరేటు లైన్‌కు కనెక్షన్ ఇప్పించుటకు సంబంధిత అధికారులతో మాట్లాడారు. చైర్మెన్ వెంట మిషన్ భగీరథ సిబ్బంది వాటర్ సూపర్వైజర్లు ఉన్నారు.

'హిట్ అండ్ రన్' చట్టాన్ని రద్దు చేయాలి

- దేశవ్యాప్త ఆందోళనలకు ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

రవాణా రంగ డ్రైవర్లను కఠినంగా శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'హిట్ అండ్ రన్' చట్టాన్ని రద్దు చేయాలనీ ఆల్‌ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్-సీఐటీయూ అధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళనలకు కేరళలోని త్రివేంద్రంలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశాలలో పిలుపునిచ్చారని ఆ సంఘం కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం తెలిపారు. ఫిబ్రవరి 27, 28 తేదీలలో కేరళలోని త్రివేంద్రంలోని ఈఎంఎస్ నంబూద్రిపాద్ అకాడమీలో జరిగిన ఆల్‌ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, కేంద్ర కమిటీ సమావేశాలలో పలు తీర్మానాలు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశాలలో తెలంగాణతో పాటు 25 రాష్ట్రాల నుండి ప్రతినిదులు హాజరైనారని, ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమస్యలపైన చర్చించి ముఖ్యమైన తీర్మాణాలు చేసినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి కార్యక్రమాల రిపోర్ట్‌ను కేంద్ర కమిటీ సభ్యులుగా కల్లూరి మల్లేశం ప్రవేశపెట్టినట్టు తెలిపారు. 'భారత న్యాయ సంహిత' చట్టం సెక్షన్ 106(1)(2) బిల్లు రోడ్ ప్రమాదాలు జరిగిన సమయంలో డ్రైవర్లు ప్రాణ భయంతో రక్షణ కోసం స్పాట్‌లో ఉండకుండా వెళ్లిపోతే 'హిట్ అండ్ రన్' కింద రూ.7 లక్షల వరకు జరిమానా మరియు 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ చట్టం తెచ్చారని ఈ చట్టాన్ని రద్దు చేయాలని దేశ వ్యాప్త ఆందోళనలకు, సంతకాల సేకరణకు పిలుపునిచ్చారని తెలియజేశారు. నరేంద్ర మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులకు నష్టం చేసే మోటర్ వాహన చట్టం- 2019నీ తీసుకువచ్చారని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో



మోడీ ప్రభుత్వంకు తగిన గుణపాఠం చెప్పాలని రవాణా రంగ కార్మికులు ఇంటి ఇంటికి తిరిగి మోడీ వ్యతిరేక ప్రచారం నిర్వహించాలని కేంద్ర కమిటి సమావేశాలు తిర్మానించాయని తెలియజేశారు. ఈ సమావేశాలలో తెలంగాణ రాష్ట్రం నుండి తనతో పాటు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, నాయకులు కలువాల అజయ్ బాబు, జాజుల రుద్ర కుమార్‌లు పాల్గొన్నారు.



అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని 2023లో 20 రోజులు పోరాడిన సందర్భంలో గత ప్రభుత్వం యూనియన్ పెట్టిన డిమాండ్లను పరిష్కరిస్తామని కొన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అంగన్వాడీలకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాడ్యుటి చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఆయాలకు రూ.5 లక్షలు, టీచర్లకు రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. జీవితాంతం సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ బీమా సౌకర్యం ఐదు లక్షలు చెల్లించాలన్నారు. గతంలో ఉన్న విధంగానే పదో తరగతి పరిమితంగా ఉండాలని మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్‌గా మార్చిన ప్రభుత్వం వెంటనే ఆయాలు నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కే.నిరూప, ఎం.సావిత్రి, టి.మాధవి, రాణమ్మ, అరుణ, విజయ, పుష్పలత, జ్యోతి, ప్రేమలత, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



నవతెలంగాణ-భువనగిరి రూరల్

మార్చి 3వ తేదీన 0-5 వయస్సు గల పిల్లలందరికీ విధిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే కోరారు. గురువారం కాన్ఫరెన్స్ హాలులో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షిస్తూ మార్చి 3న ఆదివారం జాతీయ పోలియో దినోత్సవం (నేషనల్ ఇమ్యునైజేషన్‌డే) పురస్కరించుకొని జిల్లాలో పల్స్ పోలీయో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 63,405 మంది 0- 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని, వీరందరికి 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 420 పోలియో కేంద్రాల ద్వారా 1680 మంది సిబ్బందిని, 68 మంది రూట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 56 మొబైల్ టీములు పనిచేస్తాయని తెలియజేస్తూ, వీటితోపాటు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, జన సమూహాలు అధికంగా ఉండే 17 ట్రాన్సిస్ట్ ప్రాంతాలను, 319 హై రిస్క్ ఏరియాలను గుర్తించడం జరిగిందని, 0 -5 వయసు గల చిన్నారులు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి 3 వ తేదీన జరిగే ఇమ్యూన్కెజేషన్ కార్యక్రమంలో మిగిలిన చిన్నారులకు మరుసటి 4, 5 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయడం జరుగుతుందని, 0-5 సంవత్సరాల వయసు గల తమ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని, పోలియో నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా పరిపూర్ణ చారి, జిల్లా పరిషత్ సిఇఒ శోభారాణి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్పెల్ రివార్డ్, డ్రామా పోటీల్లో రాష్ట్రస్థాయి కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రక్షి, దీపిక, సాహితీ, శ్రావణిలకి గ్రామానికి చెందిన గడ్డం సిద్ధులు సిఐఎస్ రూ.50,016లు, తోటి క్లాస్మేట్ మారుపాక రాజిరెడ్డి 2,500వ విలువైన బహుమతులు అందజేశారు. స్కూల్ మాజీ చైర్మెన్ రాజబోయిన కొండల్ విద్యార్థులను, ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రయ్య మాట్లాడుతూ స్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు స్కూలు అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. అందులో గడ్డం సిద్ధులు ఒకరని ఆయన కొనియాడారు. స్కూల్ ప్రహరి గోడకు ఆరు లక్షల రూపాయలు గోరేటి వెంకన్న నిధులను తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో హసీనా బేగం, చాడ నాగరాజు, శంకర్, మాటూరి నరసింహులు, దాసరి ఆంజనేయులు, బైరి విశ్వనాథం, హనుమంత్, ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.

నర్సరీని సందర్శించిన జెడ్పీ సీఈఓ శోభారాణి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని నర్సరీని జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి గురువారం సందర్శించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో చేపడుతున్న నర్సరీ మొక్కలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి, ఏడు రకాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పంచాయతీ రాజ్ ఏ ఈ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి దాసరి పద్మారెడ్డి లు పాల్గొన్నారు.

దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

- శ్రీ మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

దేవాలయాలు మానసిక ప్రశాంతతకు, మానసిక ఉల్లాసానికి, నూతన ఉత్తేజానికి నిలయాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శివభక్త మార్కండేయస్వామి దేవాలయంలో శ్రీ మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిస్టా మహెూత్సవం, కళాన్యాసం, ప్రాణప్రతిష్ట, ధ్వజస్తంభారోహణ, తదితర పూజా కార్యక్రమాలు వేద మూర్తులు జాలా రామూర్తి ఆధ్వర్యంలో వైభవపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గ్రామీణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిష్టాపన మహెూత్సవాన్ని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, శ్రీ భక్త



మార్కండేయ స్వామి నిర్మాణ కమిటీ అధ్యక్షులు గుండు శ్రీరాములు, దేవాలయ కమిటీ అధ్యక్షులు రాపోలు విశ్వనాథం, ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ లు అప్పం లక్ష్మీనర్సు, రాపోలు నిర్మల నరసింహ, అప్పం రామేశ్వరం, మిర్యాల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, రాపోలు నరసింహ, పద్మశాలి సంఘం అధ్యక్షులు జేల్ల శ్రీనివాస్, అప్పం పెంటయ్య, భారత మృత్యుంజయ్య, గోశిక చక్రపాణి, జేల్లా శ్రీనాథం, పున్న వేణు, భోగ సత్యనారాయణ, పున్న యాదగిరి, పగుడాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మండలంలోని జిల్లా పరిషత్ అనంతారం 'బి' ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వార్షిక నివేదికను రంగరాజన్ వివరించగా, ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె నారాయణ రెడ్డి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో చక్కటి ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలను తిలకి అధికారులు, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసిజి ఈ సెక్రటరీ కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ఉపాధి హామీ చట్టంపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో మంచినీటి సరఫరా, సమ్మర్‌లో ఉపాధి హామీ పథకంలో కూలీలకు కల్పించాల్సిన వస్తువులపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కల్పించారు. ఉపాధి కూలీలను ఎలా చేయించాలి అనే విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంజిరెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ బాలస్వామి, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వరిపొలాలు ఎండిపోకుండా చూడాలి



- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతి అందజేసిన ఎంపీటీసీ బోయ ఇందిర సంజీవ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలోని పంతంగి గ్రామ రైతుల వరిపొలాలు ఎండిపోకుండా కాపాడాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని పంతంగి ఎంపీటీసీ బోయ ఇందిరసంజీవ బుధవారం రాత్రి కోరారు. వర్షాభావంతో పంతంగి గ్రామంలో వరి నాట్లు కూడా ఎండిపోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యేకు తెలిపారు. తమ గ్రామంలో ప్రతిసారి ఎండాకాలం సీజన్లో ఎక్కడో చోట కరువు వచ్చే ప్రమాదం ఉందని పిల్లాయిపల్లి కాలువ మా గ్రామంపై నుంచే వెళుతుందని కాలువ పక్కనే ఉన్న రాంరెడ్డి కుంటను పిలాయిపల్లి కాల్వ ద్వారా నింపితే 300 ఎకరాలకు భూగర్భ జలాలు పెరిగి వరిపొలాలు ఎండిపోకుండా ఉంటాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తమ గ్రామ పొలాల్లో భూగర్భ జలాలు పెరగాలంటే శాశ్వతంగా కాలేశ్వరం జలాల ద్వారా రాంరెడ్డి కుంటలో నీరు నింపుతే పంతంగి గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటుందని, దాదాపు 500 ఎకరాలకు ఖరీఫ్, రబీ 2 పంటలకు నీళ్ల ఇవ్వొచ్చని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలిపారు. రైతుల పక్షాన సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టుతెలిపారు. తనవెంట బీజేపీ నాయకులు, రైతులు ఉన్నారు.

ఆస్తి పన్ను చెల్లించేందుకు గొప్ప అవకాశం

- మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవో నెంబర్ 101 తేదీ 28 ద్వారా పేరుకుపోయిన ఆస్తిపన్ను బకాయిపై అపరాధ రుసుము 90శాతం మాఫీతో కేవలం 10శాతం అపరాధ రుసుము మాత్రమే చెల్లించేందుకు చివరి గొప్ప అవకాశం కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు భువనగిరి పట్టణంలో ఆస్తిపన్ను చెల్లింపుదారులకు పన్ను చెల్లించుటకు వారిని ప్రోత్సహించడానికి వన్ టైమ్ స్కీమ్ క్రింద వారికి బకాయి ఉన్న వారికి 90శాతం అపరాధ రుసుము మాఫీచేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. చివరి గొప్ప అవకాశంని పట్టణ గృహ మరియు వాణిజ్య వినియోగదారులు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి భువనగిరి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

- 5724 మంది విద్యార్థులు హాజరు, 167 మంది గైర్హాజరు

నవతెలంగాణ-భువనగిరి

ఇంటర్ రెండవ సంవత్సర పరీక్షలు గురువారం ప్రారంభం అయ్యాయి తెలుగు హిందీ ఉర్దూ సంస్కృతం భాష లలో మొత్తము 5891 మంది విద్యార్థులకు 5724 మంది విద్యార్థులు హాజరయ్యారని నోడల్ అధికారి సి రమణి ఒక ప్రకటనలో తెలిపారు. 167 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు తెలిపారు.

గురుకులం డిగ్రీ లెక్చరర్ ఫలితాల్లో రాష్ట్ర ఫస్ట్ ర్యాంక్

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని ఎం తుర్కపల్లికి చెందిన మాసంపల్లి హరికృష్ణకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గురుకులం డిగ్రీ లెక్చరర్ పోస్టుల ఫలితాల్లో రాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు గురువారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రుల ప్రోత్సాహంతో అత్యుత్తమ ర్యాంక్ సాధించానని, తన తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తు జీవనం సాగిస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుకుంటు శ్రమకోర్చి చదివించారని, గణిత ఉపాధ్యాయుడు కావాలన్న లక్ష్యంతో కష్టపడి చదివానన్నారు. ఇటీవల గురుకులం ఫలితాల్లో పీజీటీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్, జేఎల్ స్టేట్ 3వ ర్యాంక్, గ్రూప్ ఫోర్త్ 500వ ర్యాంక్లు సాధించడంతోపాటు రైల్వేలో గ్రూప్-డీ పోస్టులకు గతంలో ఎంపికైనట్లు తెలిపారు. ప్రణాళిక ప్రకారం లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని తెలిపారు. మాసంపల్లి హరికృష్ణకు గురుకులం డిగ్రీ లెక్చరర్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం పట్ల బంధుమిత్రులు, స్నేహితులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ట్రాక్టర్ పల్టీకొట్టి యువకుడు మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టి యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ పనులు చేసేందుకు బునాదిగాని కాల్వ వెంట ఉన్న రోడ్డుపై మండల కేంద్రానికి చెందిన గట్టు చందు(23) ట్రాక్టర్ నడుపుకుంటూ వెళ్తూ ప్రమాదవశాస్తూ బునాదిగాని కాలువలో ట్రాక్టర్ పల్టీకొట్టింది. ఈ ఘటనలో చందు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్య ఒక కూతురు ఉన్నారు.

మల్లయ్యను పరామర్శించిన శ్రీనివాస్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ తోట మల్లయ్యకి ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగి తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటువుండగా విషయాన్ని తెలుసుకొని బీజేపీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల శ్రీనివాస్ అతని గృహానికి వెళ్లి వారి ఆరోగ్యం పరిస్థితి తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని నింపారు. అతని వెంట గ్రామస్తులు ఉన్నారు.

6న స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాణప్రతిష్ఠ

- నేటి నుంచి జరిగే వేడుకలకు పూజలు ప్రారంభించిన మానేపల్లి కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణ శివారులోని మానేపల్లి హీల్స్‌పై మానేపల్లి దంపతులు రామారావు విజయలక్ష్మి సారథ్యంలో నిర్మించిన స్వర్ణగిరి పద్మావతి, గోదాదేవీ సమేత వేంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రాణ ప్రతిష్ఠ మార్చి 6న నిర్వహణకు, ఆలయ ఉత్సవాల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు, మానేపల్లి హిల్స్ అధినేత మానేపల్లి రామారావు వారి కుమారులు మానే పల్లి మురళి కృష్ణ, గోపి కృష్ణ తెలిపారు. ఈ నెల 02నుంచి 06 వరకు ఆరు రోజుల పాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 6న వేంకటేశ్వర స్వామి నూతన ఆలయ విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం 11:06 గంటలకు జరిపించనున్నారు. బుధవారం భువనగిరి మున్సిపల్ పట్టణ శివారులోని మానేపల్లి హీల్స్ పై నిర్మించిన స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా ముందు రోజు ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా మానేపల్లి హీల్స్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పరమహంస పరివ్రాజకులు, ఉభయవేదాంత ప్రవర్తకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో 22 ఎకరాల ప్రాంగణం లో "స్వర్ణగిరి" అని నామకరణం చేసినట్టు తెలిపారు. పల్లవ, విజయ నగర, చోళ, చాళుక్య శిల్ప రీతులతో, ప్రాకారానికి నాలుగు వైపులా నాలుగు రాజగోపురాలతో, సువిశాలమైన మండపాలతో, 5 అంతస్తుల విమాన గోపురం తో కూడిన



గర్భాలయంలో, సుమారు 12 అడుగుల ఎత్తైన బృహత్ విగ్రహ రూపంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారు కొలువైన ఈ క్షేత్రమ్ తెలంగాణలోని అతిపెద్ద శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం గా చెప్పుకోవచ్చని అన్నారు. సుమారు 27 అడుగుల ఏకశిలా ఆంజనేయ స్వామి వారి దివ్య మూర్తి, శ్రీ లక్ష్మినారసింహస్వామి, శ్రీభూ వరాహ స్వామి, వకులమాత, హంపి శిల్పరీతులతో నిర్మితమైన విశాలమైన పుష్కరిణి తోపాటు నాలుగు వేదాలకు ప్రతీకలైన వేదమూర్తుల విగ్రహాలు, మధ్యలో పెద్ద జలనారాయణ మూర్తి ప్రతిష్ఠింప పడుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా సుమారు ఒకట్టిన్నర టన్నుల భారి కంచు గంట భక్తుల ప్రార్థన శ్రీవారికి చేరేందుకు భక్తులు మ్రోగించుటకై విజయ గంటను జయ గంటా మండపములో నెలకొల్ప పడిందని వివరించారు. భక్తుల ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీవారిని దర్శించాలని భక్తిపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానెపల్లి హిల్స్ అధినేత మానేపల్లి రామారావు, మానేపల్లి మురళి కృష్ణ, మానేపల్లి గోపి కృష్ణ, ఆలయ రూపశిల్పి ప్రముఖ స్థపతి శ్రీమాన్ డిఎన్వి ప్రసాద్, వేద పండితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని ఐస్‌క్రీమ్ కంపెనీపై దాడులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేని ఓ ఐస్‌క్రీమ్ కంపెనీపై పోలీసులు దాడి చేశారు. పెట్రోలింగ్ చేస్తుండగా గెస్ట్‌హౌస్ పక్కన గల ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు ఫ్యాక్టరీపై రైడ్ చెయ్యగా అట్టి ఫ్యాక్టరీలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఐస్‌క్రీమ్‌లు తయారు చేస్తుండగా పోలీస్లు పట్టుకున్నారు. ఐస్ క్రీమ్‌లను సీజ్ చేసి అట్టి ఫ్యాక్టరీ ఓనర్ మొహమ్మద్ చాంద్మియాపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

యువతి అదృశ్యం

నవతెలంగాణ-వలిగొండరూరల్



యువతి అదృశ్యమైన ఘటన మండలంలోని గోకారంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోకారంకు చెందిన నారి అశోక్ చిన్న కుమార్తె మనీషాకు 2020వ సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని మసీద్ గూడెం గ్రామానికి చెందిన గుత్తా శ్రీశైలంతో వివాహమైంది. 6 నెలల క్రితం ఈమెకు విడాకులు తీసుకొని అప్పటి నుండి తల్లిదండ్రుల ఇంటి వద్ద గోకారంలో ఉంటుంది. ఈ నెల 23వ తేదీన సూర్యాపేటలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లివస్తూ బుధవారం అదృశ్యమైందన్నారు. బంధువుల ఇండ్లల్లో తెలిసిన వారి ఇండ్లలో ఎక్కడ వెతికినా యువతి ఆచూకి లభ్యం కాకపోవడంతో యువతి కుటుంబ సభ్యులు గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | మార్చి 01 , 2024 | www.navatelangana.com

సుంకరి శ్రీను మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ -నకిరేకల్



కేతపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి శ్రీను బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సింగిల్ విండో డైరెక్టర్ సుంకర కేశయ్య, ఆకుల ప్రభాకర్, సుంకరి సైదులు, ఆవు దొడ్డి లింగయ్య, ఆవుదొడ్డి రామచంద్రారావు, కోట్ల జానయ్య, రావుల శ్రీను, నాగరాజు, రామ్ రెడ్డి, సత్తయ్య, సోమయ్య, వెంకన్న, జానయ్య, సోమయ్య నాగయ్య వెంకన్న ఉన్నారు.

2న సీపీఐ(ఎం) జిల్లా స్థాయి సమావేశం

నవతెలంగాణ-నల్లగొండటౌన్



ఈ నెల 2న ఉదయం 11 గంటలకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యుల సంయుక్త సమావేశం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించనున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఇటీవల నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించనున్నట్టు పేర్కొన్నారు. సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. సభ్యులందరూ సకాలంలో రావాలని కోరారు.

నిబంధనలకు విరుద్ధంగా కేబుల్ లైన్ పనులు



- పాడవుతున్న రోడ్లు, ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు
- హరితహారం చెట్లను తొలగించినా పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

నవతెలంగాణ - నాంపల్లి

ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రజల ప్రయాణ సౌకర్యార్థం నిర్మించిన డబుల్ రోడ్లను ధ్వంసం చేస్తున్నా, వాతావరణంలో సమతుల్యత, కాలుష్య నియంత్రణ, స్వచ్ఛమైన గాలి కోసం హరితహారం కార్యక్రమంతో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటించి రెండు, మూడు సంవత్సరాల పాటు ఆ మొక్కలను కంటికి రెప్పలా కాపాడి పెంచిన ఆ చెట్లను కూకటి వేళ్లతో తొలగిస్తున్నా పట్టించుకునే ప్రభుత్వ అధికారులే కరువయ్యారు. మండల కేంద్రం నుండి గుర్రంపోడ్, మర్రిగూడ మండలాల వైపు కొన్ని రోజులుగా ఒక ప్రైవేటు మొబైల్ నెట్వర్క్ కంపెనీ వారు నిబంధనలకు విరుద్ధంగా తారు రోడ్డు పక్కనే కేబుల్ లైన్ కోసం జేసిబి మిషనరీలతో సుమారు నాలుగు, ఐదు ఫీట్ల లోతు కాలువలు తీసి రోడ్డుపైనే మట్టి పోసి రోజుల తరబడి అలాగే ఉంచడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా హరితహారం ద్వారా నాటి పెంచిన చెట్లను నిర్దాక్షిణ్యంగా వేర్లతో సహా తొలగించి వేస్తున్నారు. కల్వర్టుల వద్ద కింద వైపు నుండి దూరంగా కేబుల్ లైన్ వేసే అవకాశం ఉన్నప్పటికీ అలా వేయకుండా కల్వర్టుల పైపులపై నుండి వేస్తు కల్వర్టులను బలహీన పరుస్తున్నారు. జేసిబి లు తారు రోడ్డుపై నిలబడి కేబుల్ లైన్ తీస్తున్న క్రమంలో వాటి తాకిడికి తారు రోడ్డు ప్రక్క బాగం దెబ్బ తినడం జరుగుతుంది. రోడ్డు పక్కనే గుంతలు తీయడం వలన వర్షాకాలంలో వాహనాలు దిగబడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తులను ఈ విధంగా ధ్వంసం చేస్తున్నా ఆర్ అండ్ బి శాఖ అధికారులు కానీ, మరే ఇతర అధికారులు అటువైపు చూసిన దాఖలాలో లేవు. కేబుల్ లైన్ కోసం ఆర్ అండ్ బి అధికారులు వారికి ఒకవేళ అనుమతులు ఇచ్చినా రోడ్డు మధ్య నుండి 15 మీటర్ల దూరం వరకు ఎవరి ఎలాంటి నష్టం, ఇబ్బందులు జరగకుండా పనులు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ కాంట్రాక్టర్లు తమ స్వలాభం కోసం త్వరగా పనులు చేసుకుని బయటపడే ఉద్దేశంతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను నీరు కార్చే విధంగా వ్యవహరిస్తు, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ పనులు చేస్తున్నారని అధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్న కాంట్రాక్టర్, నెట్వర్క్ కంపెనీ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



దారికి అడ్డంగా సుమారు 20 రోజుల క్రితం కాలువ తవ్వారు

నల్లపు రాజు, రైతు(స్వాములవారి లింగోటం)

మా వ్యవసాయ భూమిలోకి వెళ్లే దారికి అడ్డంగా సుమారు 20 రోజుల క్రితం కాలువ తవ్వారు. దానిని పూర్తిగా పూడ్చి వేయకుండా అసంపూర్తిగా పూడ్చి నిర్లక్ష్యంగా అలాగే వదిలేయడంతో మా భూమి లోకి వెళ్లడానికి, ఎరువు ట్రాక్టర్లు రావడానికి చాలా కష్టమవుతున్నది. అధికారులు వారికి అనుమతులు ఇస్తే దగ్గర ఉండి ఎవరికి ఇబ్బందులు కలగకుండా పనులు చేయించాలి.

గొర్రెల పెంపకందార్లకు నష్టపరిహారం చెల్లించాలి



- గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య

నవతెలంగాణ-తుంగతుర్తి

ఇటీవల కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందిన గొర్రెలకు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం చెల్లించాలని గొర్రెల మేకల పెంపుకం దారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో చనిపోయి గొర్రెలను పరిశీలించి నష్టపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. చనిపోయిన గొర్రెల విలువ10 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. ఒకేసారి 110 గొర్రెలు కుక్కల దాడిలో చనిపోవడం వల్ల ఆ కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడిందనీ ప్రభుత్వ వెంటనే ఉన్నత అధికారులను పంపించి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కుక్కలకు పిల్లలకు పక్షులకు ఇన్సూరెన్స్ ఉంది కానీ గొర్రెలకు మేకలకు పశువులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించకపోవడం శోచనీయం అని అన్నారు.అక్కడక్కడ పిడుగులు పడి కొన్ని గొర్రెలు, కుక్కల దాడిలో యాక్సిడెంట్లకు అనేక గొర్రెలు చనిపోయి వృత్తిదారులు వీధిన పడే పరిస్థితి ఉందన్నారు. గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయించాలని అనేక దఫాలుగా అధికారుల దృష్టికి తీసుకు పోయినాస్పందించలేదని విమర్శించారు.తూర్పుగూడెం గ్రామంలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం తిరుమలగిరి మండల అధ్యక్షులు కడారి లింగయ్య, వీరబోయిన రాములు, కొమ్మ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటార్లు మాయం

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-చిలుకూరు



మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన బేతవోలు గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల దాహార్తిని తీర్చే బోరు మోటార్లు మాయమైపోయినా అధికారులు పట్టించుకోవడంలేదని అందువలనే గ్రామంలో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .గురువారం బేతవోలు గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో దాహార్తిని తీర్చే మూడు బోరు మోటార్లు మాయమైపోవడంతో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం గ్రామంలో మూడు రోజులపాటు కనకదుర్గమ్మ జాతర జరుగుతున్న సందర్భంలో వాటర్ సరఫరా అందించడంలో గ్రామపంచాయతీ విఫలం కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి గత ఎనిమిది నెలల నుండి జీతాలు రాకపోవడంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ముందు ఆందోళన కూడా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి జీతాలు అందించడంలో ప్రభుత్వం నుండి వేతనాలు రానందున కార్మికులకు వేతనాలు ఇవ్వలేకపోయామని తెలిపారు. దీంతో కార్మికులు నిరసన విరమించుకున్నారు. మోటార్లు మాయమైన విషయంపై గ్రామ కార్యదర్శి రామకృష్ణని వివరణ అడగగా తాను ఇక్కడికి రాకముందే గత గ్రామపంచాయతీ కార్యదర్శి హయాంలోనే పోయాయని తెలిపారు.

కృష్ణా జలాల వాటా దక్కాలి



- మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా ప్రజలు, రైతాంగానికి కృష్ణా జలాల వాటా అందేవిధంగా చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయసంకల్ప యాత్ర బుధవారం మిర్యాలగూడకు చేరుకుంది. రాజీవ్‌చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో అయన మాట్లాడారు. గడిచిన పదేండ్లలో నరేంద్రమోడి అవలంభించిన విధానాల వల్ల ప్రపంచంలోనే 5వ స్థానంలో భారతదేశం ఉందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోని మోడికి బహుమతిగా అందించేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే చెత్తలోనే వేసినట్లేనన్నారు. ఈ యాత్రలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్, రేపాల పురుషోత్తంరెడ్డి, మదన్‌మోహన్, సరిత, సాంబయ్య, ఎక్క రమేష్, సత్య ప్రసాద్,నియోజకవర్గ ఇన్‌చార్జి రతన్‌సింగ్, పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పులి విద్యాసాగర్, నాయకులు సీతారాంరెడ్డి, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ప్రతి విద్యార్థికి బ్యాంకింగ్ సేవల పైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బ్యాంకింగ్ ఆర్థిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి విద్యార్థి కూడా బ్యాంకింగ్ సేవలను ఎలా ఉపయోగించుకోవాలో మరియు ఏటీఎం కార్డు యొక్క ఉపయోగాలు దానిపైన ఉన్న కోడ్ నెంబర్ల వివరాలను విద్యార్థులకు సూచనలు చేసి ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకింగ్ అధికారులు కొన్ని ప్రశ్నలు వేయగా దానికి జవాబులు చెప్పిన విద్యార్థులకు డిక్షనరీలను పపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎస్బిఐ మేనేజర్ ఆర్ సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, కౌన్సిలర్ అంకుల్ అమ్మగారు, ఉపాధ్యాయులు కొర్రలోకియా నాయక్, నల్ల నర్సింహ, దేవకుమార్, శ్రీపతిరావు ,అక్కిరెడ్డి, సైదా నాయక్, ఉమామహేశ్వరి, లక్ష్మయ్య సీతారాం, అశోక్ కుమార్, నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్ట్ శంకర్ పై దాడి పిరికిపంద చర్య

- గుత్తా అమిత్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రజాసమస్యలపై గళమెత్తుతున్న జర్నలిస్ట్ శంకర్ పై దాడిని పిరికిపంద చర్యని బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. ఇటీవల కొందరు అగంతకుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ శంకర్‌ను గురువారం ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను బీఆర్ఎస్ సహించబోదని, జర్నలిస్టులకు అండగా ఉంటుందని తెలిపారు. అధైర్య పడొద్దని, త్వరగా కోలుకుని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలపక్షాన నిలబడాలని ఆకాంక్షించారు.



శ్రీ చైతన్య పాఠశాల ఎదుట ధర్నా

నవతెలంగాణ- నకిరేకల్

ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారని, ఫీజు చెల్లించని విద్యార్థులను ఎండలో నిలబెట్టడాన్ని నిరసిస్తూ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ చైతన్య పాఠశాల ఎదుట పెట్రోల్ బాటిల్ తో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కనీస వసతులు కల్పించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పొడేటి సింహాద్రి, నోముల గణేశ్, పోతేపాక గౌతమ్, బండి శ్రీను, తూముల సుధీర్, నజీర్ బాబా, మహేష్, భరత్, శ్రవణ్, అనుముల శ్రీకాంత్, నోముల మల్లారెడ్డి, శివ, మధుసూదన్ రెడ్డి, నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోండి

నవ తెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు ఆస్తి పన్ను బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీ అమలు జరుగుతున్నదని వెంటనే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డి బాలయ్య కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వన్ టైం స్కీం ప్రకారం 2022 -23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్న బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీ చేస్తూ కేవలం 10 శాతం వడ్డీ తో మాత్రమే ఆస్తిపన్ను బకాయిలు చెల్లించాలన్నారు. ఈ అవకాశం మార్చి 31వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.ఇంతకు ముందే ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన వారికి అడ్వాన్స్ రూపంలో రానున్న ఆర్థిక సంవత్సరానికి అడ్జస్ట్ చేయనున్నట్లు తెలిపారు.



ఘనంగా అందెబండ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి రథోత్సవం

నాంపల్లి:మండలములోని మేళ్లవాయి గ్రామపంచాయతీ పరిధి లోగల అందెబండ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి జాతర రథోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ జాతర మహోత్సవానికి మెల్లవాయి చుట్టుపక్కన గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దండిగా నాగమణి వెంకటయ్య, మాజీ సర్పంచ్ గుండెబోయిన మైసమ్మ నారాయణ, మాజీ ఎంపీటీసీ గట్ల రాధా రాజశేఖర్ రెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, తుమ్మలపల్లి గోపాల్ రెడ్డి, ఉజ్జిని వెంకట రమణ రావ్, ఉజ్జిని హనుమంతరావు, పల్స సైదులు, వేముల చంటి, గట్ల భాస్కర రెడ్డి, తోటపల్లి శ్రీను, శివర్ల తిరుమలేష్, వేముల అమరేందర్, తడకమల్ల శ్రీధర్, డాక్టర్ చందు, చంద కోటేష్, బుషిపాక శ్రీను, పల్స సుదర్శన్, గెల్వాల్ రెడ్డి, అన్నెపాక కిరణ్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీవీఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- ఈ సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకురావాలి
- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బీవీఆర్ ఫౌండేషన్ ద్వారా స్కూల్ బ్యాగులు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని తమ్మర గ్రామంలో నీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులు ఆమె దృష్టికి తీసుకుని వెళ్లారు. పాఠశాలలో స్కావెంజర్లు లేరు అని, జానీ అనే వ్యక్తి 20సంవత్స రాలు గా పని చేస్తున్నాడు అని ఉపాధ్యాయులు అందరం కలిసి అరకురగా జీతం ఇస్తున్నామని తెలిపారు. స్కావెంజర్లను ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్ మాట్లాడుతూ పాఠశాల భవనం చాలా పాతది గా ఉన్నదని అన్నారు. వాటర్ సమస్య వున్న ఏ సమస్య వున్న నా దృష్టికి తీసుక వస్తే పరిష్కరిస్తా అన్నారు. పాఠశాల లో పాఠాలు చెబుతున్న సందర్భంలో గోడల పై బయట నుండి వచ్చి వ్యక్తులు కూర్చుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అనంతరం స్పందించిన ఎమ్మెల్యే మొత్తం పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి సమస్య ఉన్న విద్యార్థులు ఉపాధ్యాయులు నా దృష్టికి తీసుకుని రావాలి అని కచ్చితంగా సమస్య పరిష్కరిస్తానని ఆమె అన్నారు. పాఠశాల గోడకు ప్లానింగ్ నేనే ఇస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బివిఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, ప్రమోద్ రెడ్డి, ఎంఈఓ సలీం షరీఫ్, కౌన్సిలర్ సామినేని నరేష్ , ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు

- డీఎస్పీ రాజశేఖర్ రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గురువారం పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మెరిట్ విద్యార్థులకు ఫైనల్ రౌండ్ పరీక్ష నిర్వహించగా ప్రశ్న పత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్షలు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా చదువు పైన ఆత్మవిశ్వాసంతో కష్టంగా కాకుండా ఇష్టంగా చదివే విధంగా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బీరాష్ట్ర సహాయ కార్యదర్శి. ఎద్దు ప్రవీణ్, లైబ్రరీ పర్యవేక్షకులు. ఎల్ ఎన్ రెడ్డి, ఏఐఎస్బి జిల్లా నాయకులు. మారోజు వినయ్, ఉబ్బపల్లి మురళి, మహిళ విభాగం నాయకురాలు. టింగీకర్ పద్మ, టియుసిసి జిల్లా కన్వీనర్. ఎండి జలీల్, బిసి సంఘం జిల్లా నాయకులు చేగొండి మురళి యాదవ్, రామాచారి, సురేష్, సంద్ర నాగరాజు, వి.మధుసూదన్ రెడ్డి, బచ్చలకూరి రామకృష్ణ, బండ చైతన్య, అనంతుల శ్రీను, ఆర్.చైతన్య, కే.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



నవతెలంగాణ- కోదాడరూరల్

రాష్ట్రంలో వివిధ షెడ్యూల్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని షెడ్యూల్ పరిశ్రమల జిల్లా కన్వీనర్ వట్టెపు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణం లోని సీఐటీయూ కార్యాలయంలో అల్యూమినియం పరిశ్రమలో పనిచేసే కార్మికుల నారదాసు శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 73 షెడ్యూల్ పరిశ్రమలో పనిచేస్తున్న సుమారు 1.20 కోట్ల మంది కార్మికులకు కనీస వేతనాల సవరణ చేసి అతి తక్కువ వేతనాన్ని నిర్ణయించిందని విమర్శించారు. ఈ నిర్ణయం వల్ల పెట్టుబడిదారులకు పారిశ్రామిక యాజమాన్యులకు ప్రయోజనం కలుగుతుందని, కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. 1948 కనీస వేతన చట్ట ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతనాలు సవరించాల్సి ఉండగా 15 సంవత్సరాల తర్వాత సవరించిన వేతన సవరణ చట్టంలో కార్మికులకు ఎలాంటి వేతనాల పెరుగుదల లేదని తెలిపారు. కార్మికులకు ప్రస్తుతం కనీస వేతనం రూ.18000 ఇస్తున్న ఈ సందర్భంల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వేతనం రూ.11,325 నిర్ణయించడం అన్యాయమని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి న్యాయం చేస్తారని చెప్పి ఇలా మోసం చేయడం దారుణమన్నారు. షెడ్యూల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం గుర్తింపు కార్డులు ఉండడానికి ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్ పరిశ్రమ కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు కోటగిరి వెంకట్ నారాయణ, సీనియర్ నాయకులు జుట్టుకొండ బసవయ్య , పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, యూనియన్ అధ్యక్షులు నారదాసు శ్రీనివాసు , టీ రంగమ్మ నాగమణి, చెంచయ్య ,నాగేశ్వరావు ,నాని ,బుజ్జి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టు ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 25లక్షలతో సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. త్వరలోనే ప్రణాళికాబద్ధంగా గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలోవైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి, మండల కో ఆప్షన్ ఎస్కే రహీమ్, నాయకులు శాగం రాఘవ రెడ్డి , శాగం పెద్ది రెడ్డి ,గడ్డం సాగర్ రెడ్డి, చవ్వ బ్రహ్మానందరెడ్డి,శాగం నాగిరెడ్డి ,కలసాని చంద్రశేఖర్, అనుముల అంజి, భాస్కర్ రెడ్డి,పసుపులేటి కృష్ణ, శాగం లింగారెడ్డి, చవ్వ వీరారెడ్డి ,శాగంసైదిరెడ్డి, వర్దపాక కలమ్మ, ఆంగోత్ పాండు నాయక్,జటావత్ లాలు నాయక్ , పిట్టల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ విద్యాలయ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి



నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

నత్తనడకన కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ విద్యాలయ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబేల్లి జగదీష్ కోరారు. గురువారం ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ విద్యాలయం భవన నిర్మాణ పనులు పరిశీలించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని , పనులు ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్నా నేటికీ పూర్తి కాలేదని అన్నారు. పాఠశాల కొనసాగుతున్న అద్దె భవనంలోనూ సరైన సదుపాయాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొత్త భవనం నిర్మాణ పనులు శరవేగంగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కార్యదర్శి రంగా నాయక్, ఉపాధ్యక్షులు గణేష్, మండల కమిటీ సభ్యులు బ్రహ్మం గోపి సర్దార్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

వైస్ఎంపీపీ దిలీప్ రెడ్డి పూజలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని తెప్పలమడుగు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపు మేరకు గురువారం సాగర్ తిరుమల గిరి వైస్ ఎంపీపీ యడవెళ్లి దిలీప్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే గుడి నిర్మాణానికి గ్రామ పెద్దలు అడగ్గానే బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి 50వేల రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కలసాని చంద్రశేఖర్ యాదవ్, కోడుమూరి నారాయణ రెడ్డి, గడ్డం సజ్జన్, ఉప సర్పంచ్ నాగరాజు,పల్లబోయిన నాగార్జున,వీరబోయిన నాగయ్య, నడ్డి సత్యం, పల్లబోయిన మల్లేష్, బోయిన రమేష్,తరి పెద్ద మల్లయ్య,కుంటిగొర్ల రాజశేఖర్,తరి రాంబాబు,ఆరూరి వెంకటయ్య, పల్లబోయిన రామలింగయ్య,వీరబోయిన శంకర్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | మార్చి 01, 2024 | www.navatelangana.com

స్వపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు గురువారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.. పలువురు విద్యార్థులు జిల్లా కలెక్టర్ గా జి.సహస్ర, జాయింట్ కలెక్టర్ గా జిట్ట అభినవ్ ,జిల్లా విద్యాశాఖ అధికారిగా రేణుశ్రీ , డిప్యూటీ డీఈవో గాజె అజయ్ ,మున్సిపల్ చైర్మెన్‌గా వరుణ్ సాయి, తహసిల్దారుగా మణిదీప్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎఅఖిల ,మండల విద్యాధికారిగా జె.మువాలి, ప్రధానోపాధ్యాయులుగా భార్గవి విధులను నిర్వర్తించారు. ప్రతిభ కనబరిచిన వారందరికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.స్లీవమ్మ ఉపాధ్యాయులు బి బిక్షపతి, కె.విజయలక్ష్మికె.సుధాకర్ రెడ్డి ఎస్.వనజ, కె.శ్రీదేవి పాల్గొన్నారు.

1నుంచి 15 వరకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలి

- తహసీల్దార్ ఎల్ .వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీ చేయాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావు డీలర్లను ఆదేశించారు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ షాప్ తెరిచి ఉంచాలని సూచించారు. రేషన్ డీలర్లు ఈకేవైసీని లబ్ధిదారులతో పూర్తి చేయించాలని చెప్పారు. బియ్యం పంపిణీ లో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రేషన్ డీలర్ల స్థానంలో బినామీలు కొనసాగితే చట్టరీత్య చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ విజయ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఉపేందర్ పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాలను గురువారం పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద గృహ నిర్మాణ శాఖ పీడీ, ఇన్‌చార్జి డిటిడబ్ల్యు రాజ్ కుమార్ అధ్యక్షత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్



సామాజిక సంఘసేవకర్త మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక గురువు అని అన్నారు. ఈ కార్యక్రమంలోఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, జెడ్పిటిసి లక్ష్మయ్య, వార్డు కౌన్సిలర్ ప్రదీప్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, బంజారా ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ సింగ్, గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సక్రు నాయక్, బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు ప్రేమా నాయక్, జనరల్ సెక్రెటరీ బిక్కు నాయక్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, జిల్లా లీగల్ అడ్వైజర్ నాగార్జున నాయక్, కార్మిక సంఘం అధ్యక్షులు నగేష్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, డిసిహెచ్‌ఎస్ మాతృ నాయక్, జిల్లా అధికారులు ఈఈ శ్రీనివాస్ నాయక్, సిపిఓ మాన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-చింతపల్లి



ఇంట్లో ఎవరూ లేని సమయంలో మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం రాత్రి మండలంలోని కురుమేడు గేట్ గ్రామంలో జరిగింది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... గుర్రంపోడు మండలం మక్కపల్లి గ్రామానికి చెందిన కల్వకొల్ల అనిల్ రెడ్డి, కల్వకుల్ల స్రవంతి(26) దంపతులకు కుమారుడు , కుమార్తె ఉన్నారు. గత 12 సంవత్సరాల క్రితం కురుమేడు గ్రామానికి వచ్చి నివాసం ఉంటున్నారు. భర్త అనిల్ రెడ్డి కురుమేడు గేటు మీద మెడికల్ షాప్ సొంతంగా నిర్వహిస్తున్నారు. భార్య స్రవంతి మాత్రం మండల కేంద్రంలోని వెంకటేశ్వర నగర్ మాల్‌లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో పని చేస్తున్నది. ఆమె ప్రతిరోజు తన ఇంటి నుండి సాయంత్రం తిరిగి 6గంటలకు ఇంటికి చేరుకొని తన ఇద్దరి పిల్లలను గేట్ దగ్గర ట్యూషన్ కి పంపిస్తుంది. భర్త అనిల్ ఇంటికి వెళ్లేసమయానికి ఇంట్లో తన చీరతో ఫ్యానుకు ఉరేసుకొని వేలాడుతూ కనిపించడంతో మాల్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకవెళ్లారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ కు పోలీసులు తరలించారు. భరించలేని కడుపునొప్పి వస్తుండం తో ఫ్యానుకు ఉరివేసుకుందని తన తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ సెకండియర్ పరీక్షలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలో ఇంటర్ సెకండియర్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు రమేష్, అశోక్ తెలిపారు.. ఆదర్శ పాఠశాలలో జనరల్ మరియు ఒకేషనల్ కలిపి 246 మంది విద్యార్థులకు కు 182 మంది విద్యార్థులు హాజరు కాగా 64 విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే తిరుమల సహకార జూనియర్ కళాశాల లో లో 192 మంది విద్యార్థులకు 186 మంది విద్యార్థులు హాజరు కాగా 06 గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్లు వేముల బాలరాజు, హాయగ్రీవమూర్తి తెలిపారు.

వాటర్ ప్యూరిఫైడ్ ఫ్రిడ్జ్ బహూకరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్ కు ఏపూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం బహుజన యుద్ధ నౌక డా. ఏపూరి సోమన్న సుమారు 11 వేల విలువుగల వాటర్ ప్యూరిఫాయిడ్ ఫ్రీజ్ ను డొనేట్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా నూతన ఫ్రిడ్జ్ ను ప్రారంభించారు. అనంతరం తిరుమలగిరి పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన ఎస్సై సత్యనారాయణ గౌడ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమం లో పోలీస్ బృందం రైటర్ శేఖర్, రమేష్, గిలకత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని వెలిమినేడు జాతీయ రహదారి 65 పై పిట్టంపల్లి యూటర్న్ నుండి ఆంజనేయ స్వామి దేవస్థానం వరకు లైట్లను ఏర్పాటు చేయాలని ఆరు నెలల నుండి జిఎంఆర్ పిడి శ్రీధర్ కీ వినతి పత్రాలు స్పందించడంలేదని ఆ గ్రామ ఎంపీటీసీ ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు దేశబోయిన స్వరూప నర్సింహ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూటర్న్ ల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ,అదేవిధంగా అండర్ పాస్ బ్రిడ్జి లో ఉన్నటువంటి లైట్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.జీఎంఆర్ సంస్థ వాళ్లు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విగ్రహ ధ్వజ ప్రాణ ప్రతిష్ఠ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో కనకదుర్గ అమ్మవారు, ముత్యాలమ్మ అమ్మవార్ల దేవాలయ విగ్రహ ధ్వజ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి , జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, చౌగానీ బిక్షం గౌడ్,మాజీ సర్పంచ్ బండ్ల మట్టయ్య, గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

అశోక్ గౌడ్, మాధురిలకు సన్మానం

నవతెలంగాణ-రాజాపేట

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధురి గిరిజన మోర్చా కార్యదర్శి శ్రీనివాస్‌లను గురువారం గెస్ట్ హౌస్‌లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు దాచేపల్లి రాజు, మండల పార్టీ అధ్యక్షులు బాల్రెడ్డి,, సిద్దేశ్వర్, మేకల రమేష్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, సిద్దులు ,బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య అభివృద్ధే ప్రధాన లక్ష్యం

- దా కల్పనా ప్రవీణ్ పాండే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నైపుణ్య అభివృద్ధి నూతన జాతీయ విద్యా విధాన ప్రధాన లక్ష్యమని నాగపూర్ విశ్వవిద్యాలయ ఆచార్యులు డా కల్పనా ప్రవీణ్ పాండే పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో ఉన్నత విద్య పరివర్తనలో జాతీయ విద్యా విధానం 2020 పాత్ర అనే అంశంపై గురువారం జరిగిన చర్చ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి సంయులిత తత్వం ఆవిష్కరణలకు జాతీయ విధానం అత్యంత ప్రాధాన్యం కల్పించినట్లు తెలిపారు. జాతీయ విధానం అమలు తీరును క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు వివిధ విశ్వవిద్యాలయాలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఐచ్ఛికమైన సబ్జెక్ట్ ఎంచుకొని, సృజనాత్మకత విమర్శనాత్మకత ఆలోచనలను, జిజ్ఞాసను పెంపొందించి ఆవిష్కరణలకు ప్రోత్సహించటం ప్రధాన ఉద్దేశం గా పేర్కొన్నారు. అనంతరం జాతీయ విద్యా విధానం అమలులో ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యాపకులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేకమైన మార్పులను వివరించారు. దోస్త్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని డిగ్రీ కళాశాలలో విద్యార్థులు నచ్చిన కళాశాలను ఎంపిక చేసుకోవడం ఒక విప్లవాత్మకమని, విశ్వవిద్యాలయాల్లో ఎంట్రెన్స్ సెంట్రలైజ్డ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే పరీక్ష ద్వారా జరపడం, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో అత్యా సాంకేతిక



పరిజ్ఞానంతో మూల్యాంకనం సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు మరియు రాష్ట్ర విద్య విశ్వవిద్యాలయాల కు నిధుల కేటాయింపుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నట్లు, అధ్యాపకుల కొరత సైతం పరిశోధనలకు అవరోధంగా మారుతున్న తీరును వివరించారు. విశ్వవిద్యాలయాల్లో మానవ వనరుల కొరత అన్న నాటికి పెరిగిపోతున్న గుణాత్మకమైనవిజను అందించడం కష్టతరంగా మారుతున్న తీరును వివరించారు. పాలకమండలి సభ్యులు డా ఆకుల రవి , డా అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు విద్యా విధానం ప్రవేశ పెట్టడం ద్వారా అనేకమైన సమస్యలు రాబోవు రోజుల్లో తలెత్తే అవకాశాన్ని వివరించారు. విద్యా విధానం మొదలు ఎంపిక చేయబడిన విద్యాలయాలు అమలు చేసి సత్యాసాధ్యాలను పరిశీలించిన తర్వాత విస్తరణకు వెళ్ళవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో డా. మిరియాల రమేష్ డా. దోమల రమేష్, ప్రిన్సిపాల్ డా మారం వెంకటరమణారెడ్డి ఆచార్య రేఖ, డా ఉపేందర్ రెడ్డి, ఆచార్య వసంత, శ్వేత, డా కృష్ణ కౌండిన్య తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆస్పత్రి ఎదుట ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకుడు ఆత్మహత్యాయత్నం

- రివర్ ఆస్పత్రి ముందు ఘటన
- యాజమాన్యం నుండి నాకు ప్రాణహాని ఉంది : వస్కుల మట్టయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆస్పత్రి యాజమాన్య దౌర్జన్యాన్ని నిరసిస్తూ ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య గురువారం ఆస్పత్రి ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానిక గణేష్ మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అవంతిపురం గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ బాధితుడుకు జరిగిన అన్యాయంపై ఇటీవల వైద్య ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ విషయంపై అధికారులు విచారణ జరపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గురువారం మధ్యాహ్నం 9949273624 నెంబర్ నుంచి తనకు కాల్ వచ్చిందని ఢిల్లీ నుంచి డా.డివి రావు అడ్వకేట్‌గా మాట్లాడుతున్నానని చెప్పి వెంటనే రివర్ ఆస్పత్రి యాజమాన్యం వద్దకు వెళ్లి క్షమాపణ చెప్పాలని తెలిపినట్టు పేర్కొన్నారు. 'నీకు లీగల్ నోటీసు పంపించానని వెంటనే వెళ్లి క్షమాపణ చెప్పాలని లేకపోతే మిర్యాలగూడలో తిరగనివ్వను'అని బెదిరించినట్టు పేర్కొన్నారు. 'నాకెందుకు లిగల్ నోటీస్ పంపిస్తారు.. నేనేమి తప్పు చేశాను' అని అడిగగా ఇష్టం వచ్చినట్లు అసభ్యకరంగా దూషించినట్లు తెలిపారు. ఎస్సీలపై గతంలో దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయని, దాన్ని దృష్టిలో ఉంచుకొని మనస్థాపానికి గురై వారు చంపే కన్నా నేనే చనిపోతే బాగుంటుందని భావించి ఆసుపత్రి ముందు ఆత్మహత్యానికి పాల్పడినట్లు తెలిపారు. ఆస్పత్రి యాజమాన్యమైన రవీందర్‌రెడ్డి, వీరారెడ్డి, సైదిరెడ్డి న్యాయవాది డివి రావు, డాక్టర్ సంపత్ కుమార్‌ల వల్ల తనకు ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి నుంచి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు కాశీ, భరత్, కిరణ్, అనిల్, వినయ్ తదితరులు ఉన్నారు.

ఈ విషయంపై రివర్ ఆస్పత్రి యాజమాన్యం సైదిరెడ్డిని వివరణ కోరేందుకు ఫోన్లో సంప్రదించగా స్విచ్‌ఆఫ్ అని వచ్చింది.

దుకాణాలు,రెస్టారెంట్లను తనిఖీ చేసిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్



నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో పలు దుకాణాలు రెస్టారెంట్లను నల్లగొండ జోనల్ అధికారిని, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి.స్వాతి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పలు కిరాణా షాపులలో, రెస్టారెంట్లలో అనుమానాస్పద ఫుడ్ శాంపిల్స్ ని సేకరించి పరీక్షల నిమిత్తం టీసి స్టేట్ ఫుడ్ లేబరేటరీకి తరలించారు. ఆహార నమూనాలు కల్తీ అని తేలితే లాబ్ నివేదిక ఆధారంగా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఆమె తెలిపారు. నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను విక్రయించని వారికి నోటీసులు అందజేశారు. ఆహార పదార్థాలు విక్రయించే దుకాణదారులు తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ కలిగి ఉండాలని లేనిచో ఐదు లక్షల వరకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. హెూటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ లో పరిశుభ్రతను పాటించాలని, సింథటిక్ ఫుడ్ కలర్ ని వినియోగించ రాదని, అప్పటికప్పుడు శుభ్రమైన ఆహారాన్ని విక్రయించాలని ఆమె సూచించారు. ఆఫీసర్స్ రాకతో మొత్తం దుకాణాలన్నీ బంద్ చేసుకోవడం జరిగిందని కొన్ని దుకాణాలను తెరిపించి తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. చట్ట ప్రకారం వ్యాపారం జరపకపోతే వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగింది. తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలపై స్పెషల్ డ్రైవ్



నవతెలంగాణ-నల్లగొండటౌన్

ట్రాఫిక్ సిఐ డానియల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో అడ్డదిడ్డంగా రోడ్డుపై నిలిపిన ఇసుక ట్రాక్టర్ల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అందులో భాగంగా రోడ్లపై పెట్టిన ఇసుక ట్రాక్టర్లు మొత్తం 16 వెహికల్ లకు గాను 15 వెహికల్ లకు రాంగ్ పార్కింగ్ ,డాక్యుమెంట్స్ లేని కారణంగా ఒక్కొక్క బండికి 1100 రూపాయల చొప్పున 15 బండ్లకు 16500 రూపాయలు జరిమానా విధించారు. మైనింగ్ పర్మిషన్ లేనందుకు ఒక ట్రాక్టర్‌ను నల్లగొండ వన్ టౌన్ పిఎస్ కు అప్పగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ట్రాక్టర్ యజమానులకు , డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ సరైన పత్రాలు మరియు డ్రైవింగ్ లైసెన్సు వెహికల్ కండిషను అన్ని సక్రమంగా ఉండేటట్లు చూసుకొని రోడ్లపై ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణమూర్తి, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే చలో మేడిగడ్డ

- కాంగ్రెస్ జిల్లా నాయకులు వెంకటంపేట బాలయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే బిఆర్ఎస్ పార్టీ నేడు ఛలో మేడిగడ్డ కు పిలుపునిచ్చిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు,మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఏర్పడిన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఏ ఒక్క రిమార్క్ కూడా లేదని తెలియజేశారు.గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నో అవినీతి స్కాం లకు పాల్పడిందని ఆరోపించారు. ఒక్కొక్కటిగా బయటపడుతుంటే అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు చలో మేడిగడ్డ కు పిలుపునిచ్చారని, దొంగతనం చేసినవాడే దొంగా దొంగా అన్నట్టుగా ఉన్నది బిఆర్ఎస్ పార్టీ తీరు అని ఎద్దేవా చేశారు. మీరు ఎన్ని డ్రామాలు ఆడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో మీ అవినీతి చట్ట బయటపడి మీరు జైలుకెళ్లడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో మెండు దీపిక రెడ్డి,జమ్ముల వెంకటేష్ గౌడ్ ఎలిమినేటి సత్తిరెడ్డి, మాధగోని శ్రీనివాస్ గౌడ్, సిరిపంగి శ్రీనివాస్, గిరి పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో నూతన అయోధ్య రామాలయ దేవాలయ నిర్మాణానికి భూమి పూజను గురువారం ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నిర్మాణ కార్యక్రమంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదయ్య యాదవ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ బా రెడ్డి అశోక్ రెడ్డి, రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ బారెడ్డి నాగమణి అశోక్ రెడ్డి, మాలావత్ రవీందర్ నాయక్, ఆకుమర్తి వెంకటేశ్వర్లు, మండలోజు శైదా చారి, శేఖర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కోట మైసమ్మ దేవాలయ పంచవార్షికోత్సవం

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్ర కళ్ళ వెంకన్న స్థానిక శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ దేవాలయ పంచ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకము, బోనాలు సమర్పణ, ధూప దీప నైవేద్యాలతో , డప్పు వాయిద్యాల మధ్య మహిళలు బోనాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండేటి యాదయ్య కలెట్ల మారయ్య, చంద్రయ్య కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంకేంద్రంలోని బట్టుగూడెం ప్రాథమిక పాఠశాలలోగురువారం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్మగూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హిమావంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్‌ఎం గా శివ, ఎంఈఓ గా జ్యోతి, డీఈఓగా పవిత్ర, డిప్యూటీ డీఈవోగా యామిని, కలెక్టర్ గా రోహిత, విద్యాశాఖ మంత్రిగా అక్షిత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రానికి చెందిన కొత్త కాలనీలో కొంతం రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబానికి గురువారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటే పద్మ లక్ష్మణ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రుడులు గౌటే రాజు, నరసయ్య, బట్టిరాజు, రామ్ గొల్లశీను, ప్రభాకర్, బిల్లకూరి కృష్ణ,కాకల్ల భరత్, గౌటే కృష్ణ, వెంకటేష్, గౌటే భాస్కర్, వెంకటేష్, సాయి, అరుణ్ పాల్గొన్నారు.